ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 18 సెప్టెంబరు , 2025 | పేజీలు : 07

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన జాజిరెడ్డిగూడెం వాసి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : ఐసిఏఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్) ఏజిపిజి పరీక్షల్లో మండల కేంద్రానికి చెందిన జాజిరెడ్డిగూడెంకు చెందిన మద్దెల యామిణి ఆలిండియా స్థాయిలో 63వ ర్యాంక్ సాధించింది. మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మద్దెల రవి సంధ్యల కుమార్తె అయిన యామిని జాతీయ స్థాయి పోస్టుగ్రాడ్యుయేట్ ప్రవేశపరీక్ష (మృత్తిక శాస్త్రం) విభాగంలో తన ప్రతిభన చాటింది. యామిని అశ్వరావుపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటి వ్యవసాయ కళాశాలలో విద్యనభ్యసించింది. మారుమూల ప్రాంతానికి చెందిన ఆమె పట్టుదలతో చదివి ర్యాంక్ సాధించడం పట్ల కళాశాల ఏడి హేమంత్ కుమార్ ఆచార్యులు, అధ్యాపకులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే

# తెలంగాణ భారత్‌లో విలీనం

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పార్టీ నూతన ఆఫీస్ స్థలంలో జెండాను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పీడిత తాడిత, వ్యవసాయ కూలీలు, కార్మికులు అనేక మంది ఈ పోరాటంలో నైజాముకు వ్యతిరేకంగా పోరాడారని, భూమికోసం ,భుక్తి కోసం జరిగిన  పోరాటంలో 4500 మంది ప్రాణాలు అర్పించారన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వలిగొండ ప్రాంతం కూడా ఒక పోరాట కేంద్రంగా పనిచేసిందని నైజాం నవాబు రజాకారులకు వ్యతిరేకంగా వేములకొండ, అరూరు, పులిగిల్ల, సుంకిశాల అనేక గ్రామాలలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన దాంట్లో కమ్యూనిస్టు పార్టీ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. ఆరూరు గ్రామంలో సాయిధ పోరాట స్తూపాల వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, బొడిగే సుదర్శన్, కట్ల యాదగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, బత్తుల బిక్షపతి, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నార్ణు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి రావి నారాయణరెడ్డి చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి నేటి యువతకు తెలిసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, నాగారం అంజయ్య, గుజ్జుక మహిపాల్, షకీల్, మోత్కుపల్లి నరసింహులు, యాదగిరి, కుమారస్వామి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : బొడ్డుగూడెం గ్రామంలో తెలంగాణ విలీనం సెప్టెంబర్ 17 ప్రభుత్వం అధికారికంగా చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ చంద్రయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ అడ్డగూడూరు మండల కార్యదర్శి రేఖ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న, బొడ్డుగూడెం గ్రామ శాఖ కార్యదర్శి సూరిపురం నాగిరెడ్డి, కంచనపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి చెడ నాగేష్, సహాయ కార్యదర్శి బెల్లి శ్రీకాంత్, దళిత హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు చెడే సుందరయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : తెలంగాణ విలీన, సాయుధ రైతాంగ పోరాట 77వ వారోత్సవం సందర్భంగా బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని బాలెంల, పిన్నాయిపాలెంలో బుధవారం అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం యల్లారెడ్డి, మోయినుద్దీన్, దొడ్డి కొమరయ్య, చిట్యాల ఐలమ్మ, ధర్మభిక్షం, బిఎన్‌రెడ్డిల పిలుపుతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సూర్యాపేట ప్రాంతంలో ఆనాడు ఉధృతంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఎండి పాషా, దేశగాని హేమలత, బూర సైదులు, కృష్ణ, జలేందర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గనబోయి వెంకటేష్, నాయకులు చింతల మల్లేష్, ముంతాజ్ బేగం, గౌరవంతుల శ్రీనివాస్, మడుగుల స్వామి, ముదిగొండ బసవయ్య, మామిండ్ల సత్యనారాయణ,  బొజ్జ గణేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపులో భాగంగా  సీపీఐ సీనియర్ నాయకుడు పల్లె లక్ష్మారెడ్డి స్మారక స్థూపం వద్ద సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.  ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు వీరమల్ల యాదయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య పాల్గొన్నారు.











## పోరాటం కమ్యూనిస్టులదైతే

### ఆర్భాటం బిజెపికెందుకు

### మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందా కారత్

**ప్రజాపక్షం /సూర్యాపేట:** కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన విరోచిత తెలంగాణ రైతాంగ  సాయుధ పోరాటంతో విషపురుగులైన కాషాయ ఉన్మాదులకు ఏమిటి సంబంధమని, మట్టి మనుషుల మహోన్నత పోరాట చరిత్ర గురించి మాట్లాడే నైతిక అర్హత మతోన్మాద బిజెపికి లేదని సిపిఎం జాతీయ నాయకురాలు, మాజీ పార్లమెంటు సభ్యురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాలి వీరభద్రయ్య ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వాస్తవాలు వక్రీకరణలు' అనే అంశంపై నిర్వహించినసెమినార్ లో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు.  1946 సెప్టెంబర్ 11 నుండి 1951 సెప్టెంబర్ 17 వరకు జరిగిన విరోచిత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో మచ్చుకైనా కనిపించని మతోన్మాదులు ఆ పోరాటానికి వారసులమంటూ సభలు పెట్టడం విడ్డూరంగా ఉంద అన్నారు. 1913లో హిందూ మహాసభ 1925లో ఆర్ఎస్ఎస్ 1951 లో జనసంఘ్ ఏర్పడితే ఆ పోరాటం జరిగిన కాలంలో మీరు  ఎందుకు ఆ పోరాటంలో పాల్గొనలేదని ప్రశ్నించారు. నైజాం తెలుగు మాట్లాడకూడదు అంటూ ఉర్దూ మాత్రమే ఉండాలని చెప్పిన్నట్లుగానే నేడు బిజెపి హిందీ మాత్రమే మాట్లాడాలి అని మాతృభాష మాట్లాడకూడదు అంటూ చెబుతుందన్నారు. నైజాం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మధ్యల అవినాభావ సంబంధం ఉందన్నారు.  అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న పారేపల్లి వెంకయ్య, కలగాని సోమయ్య, దండిగా రాములు, కృష్ణమూర్తి, బాబు సాహెబ్, గంట రాఘవరెడ్డి, నాతి సోమక్క  లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మల్లు లక్ష్మి , సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ఐద్వా రాష్ట్ర నాయకురాలు ఆశలత, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు పాల్గొన్నారు.





## విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు కొండా హరీష్ గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి,చుక్క హరీష్,గుగులోతు రవి,మురళి, పొందూరి శ్రీనివాసరావు,కొండ వెంకటేశ్వర్లు,కల్లూరి నితిన్,ఐల వీరయ్య,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఒట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి ఏడుకొండలు కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు వచ్చే కాసింత వేతనంలో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.ఉండడానికి చిన్న ఇల్లు తప్ప గుంట భూమిలేని నిరుపేద కుటుంబం కాస్త వచ్చిన జీవితంలో సంతోషంగా కుటుంబాన్ని దుపుతున్న సమయంలో అకస్మాత్తుగా ఆరోగ్యానికి గురి అయ్యాడు. ఆసుపత్రికి వెళితే పెద్ద పేగుకు రంధ్రం పడిందని రెండు ఆపరేషన్లు చేయాలని వైద్యులు తెలిపారు. ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డికి చెరుకు లింగం గౌడ్ తెలియపరిచారు. శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పందుల రాములు గౌడ్, ఊరు పక్క నగేష్ ,గిరి యాదగిరి,నాగరాజ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియపరిచారు.

## విశ్వకర్మ జయంతి

**ప్రజాపక్షం/మునగాల:** శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ, దేవాలయ కమిటి అధ్యక్షులు ఇనుగుర్తి వీరచారి ల ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల కృష్ణమచారి, పడకమల శ్రీనివాసచారి, నాగార్జునపు బ్రహ్మచారి, ముత్యాల వెంకటేశ్వర్లు, ముత్యాల శివ పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** మహిళలకు మెరుగైన వైద్య సేవలు,ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్(ఆరోగ్యవంతమైన మహిళశక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్ఎల్‌హెచ్‌పి డాక్టర్.చందన్ తెలియజేశారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సమగ్ర ఆరోగ్య ప్రచార,సేవా ప్రచారాలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం హుజూర్‌నగర్ 1 లోని గోవిందాపురం ఆయూష్మాన్ ఆరోగ్య మందిర్‌లో మహిళలకు వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించడంతోపాటు మహిళల్లో ఎక్కువగా వచ్చేటటువంటి గుండెజబ్బులు,మధుమేహం,నోటి క్యాన్సర్,గర్భాశయక్యాన్సర్‌లను,మహిళలు,కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు.



క్షయవ్యాధి స్క్రీనింగ్,మానసిక వైద్యసేవలు చేయడంతో పాటు,వయోవృద్దులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించనున్నట్లు ఎమ్ఎల్‌హెచ్‌పి డాక్టర్. చందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జర్పుల పద్మ,పిహెచ్ఎన్ఓ నూర్జహాన్ బేగం,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ,విజయశ్రీ,స్వరూప,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి క్రీడలకు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో పాల్గొనే డివిజన్ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. గత నెల 25,26 తేదీలలో మండలంలోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలు, ఎంపిక ప్రక్రియలో ఈ విద్యార్థులు డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ క్రీడ బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, పోలేపల్లి శ్రీవల్లి, నమ్రతలు ఎంపిక కాగా, అండర్ 14 కబడ్డీలో బత్తుల నిహారిక, పి ఐశ్వర్య, పోలేపల్లి వర్షితలు ఎంపికయ్యారు. అండర్ 17 వాలీబాల్ బాలురకు గాను గుండెబోయిన సాయి ప్రణీత్ ఎంపికయ్యాడు. డివిజన్‌కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్, పిఈటి లింగస్వామిలు అభినందించారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు





**ప్రజాపక్షం/చండూరుః** చండూరు లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరులోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో శ్రీదేవి, మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్ఓ చంద్రశేఖర్ , ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిఓ మాధవరెడ్డి, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ మల్లేశం , వివిధ గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద పంచాయితీ కార్యదర్శులు , ఆయా పాఠశాలల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక క్రీడా , వైజ్ఞానిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పదవ తరగతి విద్యార్థులు ఐశ్వర్య ,జాశ్విని , గౌతమి లను ఆర్డీవో శ్రీదేవి ప్రజా పాలన సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ బహుమతులను అందజేశారు. కోటేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** :మండల వ్యాప్తంగా అన్ని అధికార పార్టీ, ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన దినోత్సవాన్ని జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎండిఓ భాస్కర్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దారు నాగేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్సై భాస్కర్ రెడ్డి, ఏఈ శ్రీనివాస్ అగ్రికల్చరల్ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు జాతీయ జెండాను, టీడీపీ జెండాను ఆవిష్కరించారు. పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నసీరొద్దిన్‌బాబా, టీఎన్‌టీయూసీ నాయకులు ఉప్పలపాటి గోపాలకృష్ణ, దళిత నాయకులు నూకపంగు కాశయ్య, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మచ్చ సైదులు, పట్టణ నాయకులు చవల వెంకటేశ్వర్లు, గర్దాస్ ప్రభాకర్, సజ్జల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు పాల్గొన్నారు.





## యువత స్వయంకృషితో ఎదగాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా యువత స్వయంకృషితో ఎదిగి నలుగురికి ఉపాధి కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పులిపలుపుల గ్రామానికి చెందిన ముక్కామల మహేష్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటు చేసిన ఎంటివై మల్టీ బ్రాండ్ మెన్స్ వేర్ దుకాణాని చండూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటి నారాయణతో కలిసి ఎంఎల్‌సి సత్యం రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, సిపిఐ నాయకులు గురజా రామచంద్రం,బోల్గూరి నరసింహ,సూరిగి చలపతి,చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్, దుబ్బ వెంకన్న,వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం విడుదల



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్ర ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ పాలక వర్గానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచించారు. బుధవారం నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని పాలక వర్గ అధ్యక్షులు మారగోని అంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, కావల్సిన ఏర్పాట్లను చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, పాలకవర్గ సభ్యులు గంజి వెంకటేశం, రుద్రారపు లింగస్వామి, వనమా నిఖిల్ కుమార్, నాయకులు బుద్ద కృష్ణమూర్తి, జిట్ట సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 20న జరిపే తెలంగాణ భవన , ఇతర నిర్మాణ కార్మికుల ఫెడరేషన్ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా మహాసభలకు సంభందించన కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులో ప్రవేశ పెట్టిన నూతన విధానాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి వెంట సిఐటియు ఉంటుందని ఈ సందర్భంగా నగేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి శంకర్, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, పేర్వారం రాములు, చిర్రబోయిన గట్టయ్య, దోర్నాల సంజీవ, మాదరబోయిన వెంకన్న, బిళ్ళపాటి వెంకట్‌రెడ్డి, వడ్డెపల్లి నర్సింహ్మా, ఎస్‌కె మస్తాన్, రుద్రవరం శివరాజ్, పార్వతమ్మ, లక్ష్మి , ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పరామర్శ

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని తాడ్వాయి పరిధిలోని ఎస్ఎం పేట గ్రామానికి చెందిన దాసోజు సాయిప్రియ ఇటీవల జరిగిన విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. సాయిప్రియ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి బుధవారం మృతురాలు ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలి భర్త మణికంఠకు పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మునగాల సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు కోలా ఉపేందర్‌రావు, కోట అలీ, మాతంగి వెంకన్న, శశిధర్‌రెడ్డి యువసేన సభ్యులు రాయి రవి, కోట వెంకన్న పాల్గొన్నారు.

## మహబూబ్‌బాద్ టు ఎంజిబిఎస్‌కు డీలక్స్ బస్ సౌకర్యం




**ప్రజాపక్షం/అర్వపల్లి :** మహబూబ్‌బాద్ ఆర్‌టిసి డిపో నుండి ఎంజిబిఎస్ (హైదరాబాద్)కు ఆర్‌టిసి అధికారులు డీలక్స్ బస్సు సౌకర్యం కల్పించారు. ప్రతిరోజు ఉదయం 4.15 నిమిషాలకు బయలుదేరి మర్రిపేడ బంగ్లా, తానంచర్ల, నూతనకల్, తుంగతుర్తి మీదుగా అర్వపల్లికి ఉదయం 7 గంటలకు చేరనుంది. ఇక్కడి నుండి జాజిరెడ్డిగూడెం, వంగమర్తి, నకిరేకల్ మీదుగా ఉదయం 10 గంటలకు ఎంజిబిఎస్‌కు చేరనుంది. అక్కడి నుండి ఉదయం 11 గంటలకు బయలుదేరి తిరిగి అదే రూట్‌లో అర్వపల్లికి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు చేరనుంది. సాయంత్రం 4.30 వరకు డిపోకు బస్సు సర్వీస్ చేరనున్నట్లు మేనేజర్ శివప్రసాద్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని బుధవారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్‌లో మండల విద్యాధికారి రాములు నాయక్ ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. దీనికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయ సుధ సుధాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శివయ్యతోపాటు ఆయా ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చొరబడ్డ వారిపై చర్యలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అక్రమంగా చొరబడ్డారని వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, సూర్యాపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో, క్యాంప్ కార్యాలయాలలో ఎవరి ఫోటోలు ఉండాలో ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఎదైనా చెప్పుకోవాలనుకుంటే జిల్లా కలెక్టర్‌కు గాని, ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉందన్నారు. అలా కాకుండా 30 నుండి 40 మంది వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గుంపులుగా వచ్చి నినాదాలు చేస్తూ భయానక వాతావరణం సృష్టించడం సరైంది కాదన్నారు. దీంతోపాటు ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి, రిజిష్టర్‌ను చింపివేయడం సరికాదని అన్నారు. ఇట్టి విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజద్‌అలీ నేతృత్వంలో ఈ భయానక వాతావరణం సృష్టించడం జరిగిందని ఆరోపించారు. ఈ సమావేశంలో పెన్‌పహాడ్ మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, సూర్యాపేట మాజీ జడ్‌పిటిసి జీడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లవకుశ, క్యాంప్ కార్యాలయం ఇంచార్జి ముదిరెడ్డి అనిల్‌రెడ్డిలు ఉన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కాదు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కాదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళి క్యాంప్ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫోటోలను గోడలపై పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తులపై ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలలో సిఎం చిత్రపటాలు పెట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తనకు కేటాయించిన క్యాంప్ కార్యాలయాన్ని మాజీ



మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి తన పార్టీ కార్యాలయంగా మార్చి సిఎం ఫోటోను కూడా పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు అయూబ్‌ఖాన్, రావుల రాంబాబు, బైరు నాగరాజు, ఆలేటి మాణిక్యం, రుద్రంగి రవి, పోలగాని బాలు గౌడ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ నిడమనూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగర వేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వెంకటాపురం పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్తులు ఎంపిడిఓ కు ఫిర్యాదు చేశారు, మండల పరిధి వెంకటాపురం పంచాయతీ కార్యదర్శి నరసింహచారి నిడమనూరు పంచాయతీ కార్యదర్శి గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు, నిడమనూరు మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటాపురం పంచాయతీ కార్యదర్శి, వెంకటాపురం పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేత జాతీయ జెండాను ఎగుర వేయించడం పట్ల గ్రామస్తులు తప్పుపట్టారు, ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవివరిస్తున్న సమాచారాన్ని గ్రామస్తులకు తెలియజేయకుండా, కార్యక్రమానికి కార్యదర్శి హాజరుకాకుండా సిబ్బంది చేత ఎగర వేయించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నించారు, ఇదే విషయమై ఎంపీడీవో బోనగిరి రమేష్ కు పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు చేస్తూ గ్రామానికి చెందిన పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడడమే కాకుండా ప్రతి అవసరానికి ప్రజల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు, ఫిర్యాదు చేసిన వారిలో గ్రామానికిచెందిన కుంచం దేవేందర్, తాజా మాజీ ఉపసర్పంచ్ చిట్టిమళ్ళ శంకర్, నాగరాజు తదితరులున్నారు.

## విద్యార్థులను అభినందించిన సబ్ కలెక్టర్




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో8వ తరగతి చదువుతున్న సాయికుమార్, జగన్, శ్రీరామ్, నాగార్జున, పూర్ణచంద్‌లు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను బుధవారం తన కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అభినందించి మాట్లాడారు. పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్లపాటు ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ.12వేల చొప్పున అందనున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, కావునా ఉపాధ్యాయులు విద్యార్థుల లక్ష్యం నిర్ధారించి ఆ దిశగా విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయు లు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తావుర్యా, ఉపేందర్, ముంతాజ్ బేగం, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబిరాణి, వినోద, కాంతయ్య, జానయ్య, జంగయ్య, స్వామి, లక్ష్మయ్య, మీనా, భవాని, రేణుక, నస్రీన్, సీమ, పేరయ్య, తనూజ పాల్గొన్నారు.



## పోషక మాసం పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** పోషక మాసంలో భాగంగా పిల్లలకు, కిషోర్ బాలికలకు, మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోషక మాసం పోస్టర్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషక మాస కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాల నుండి ప్రాజెక్టు స్థాయి వరకు ప్రణాళికబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పిల్లల ఎత్తు, బరువును కొలవడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, పిల్లలకు, గర్భిణీలకు టీకాలు వేయించడం తదితర విషయాలను పోషక ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి దయానందరాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిఇఓ అశోక్ పాల్గొన్నారు.

## నేటి నుండి యూరియా పంపిణీ

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలో నేటి నుండి యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రెవెన్యూ గ్రామాల వారిగా పంపిణీ చేయనున్నట్లు తహశీల్దార్ ఎన్‌టి ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ మండలంలోని చివ్వెంల, బీబీగూడెం, దురాజుపల్లి, కుడకుడతోపాటు చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని చందుపట్ల, తిమ్మాపురం, వట్టిఖమ్మంపహాడ్ పరిధిలోని రెవెన్యు గ్రామాలైన వట్టిఖమ్మంపహాడ్, గాయంవారిగూడెం, ఐలాపురం, తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని తిరుమలగిరి, గుంపుల, గుంజలూరు, వల్లభాపురం, తుల్జారావుపేట, ఉండ్రుగొండ గ్రామాలకు సంబంధించిన రైతులు సహకార సంఘ కార్యాలయాలలో యూరియాను తీసుకోవాలని కోరారు. రైతులు విధిగా పట్టేదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డును తీసుకొని స్వయంగా రావాలన్నారు.

## నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/మోతె :** క్రీడాకారులు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తహశీల్దార్ ఎం వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని నామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీసర సత్యనారాయణ రెడ్డి, వినిత్ రెడ్డి జ్ఞాపకార్థం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను నిర్వహించడం జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్ఎన్ చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, పిఇటిలు కోటి, బెల్లంకొండ రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మం డల కేంద్రంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో హరికృష్ణ, ఎంపిడిఒ కార్యాలయంలో దేవేందర్ రావు, వెలుగు కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రిలో డా. యాకుబ్, విద్యుత్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఎగరవేశారు.





# ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపక్షం/చింతలపాలెం: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా చింతలపాలెం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివి రామచందర్‌రావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు భూపాల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్‌లో...** కోదాడ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి



ప్రజాపక్షం/నిడమనూరు: మండల కేంద్రంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వనాధుల బ్రహ్మచారి విశ్వకర్మ జెండా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ రాణి రమేష్ చారి, తుడిమెల్ల రాములు, కాలే వసంతరావు, కన్నెకంటి లింగచారి, అనుముల నరసింహాచారి, కొండోజు కృష్ణమాచారి,తొడిమెల్ల నాగచారి లక్ష్మీనారాయ, ఉన్నం సీతారాములు,విశ్వనాధుల వెంకటేశ్వర్లు, నరసింహ, జిల్లె పల్లి కోటి, శ్రీపాద,రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ బీ పడాయి బీ

ప్రజాపక్షం/ రామన్నపేట: రామన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషన్ బీ పడాయి బీ ట్రైనింగ్ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 3వ రోజు జిల్లా అధికారి నరసింహారావు హాజరై అంగన్‌వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. 03 వయస్సుగల పిల్లలతోపాటు 36 వయస్సు గల పిల్లలకు సంరక్షణ గురించి, పోషణ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా డిజేబుల్డ్ చిల్డ్రన్ గురించి, సామ్ మామ్ పిల్లలపై ప్రత్యేక సంరక్షణ గురించి తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడి టీచర్లకు, ఆయాలకు రెండు జతల యూనిఫాంలు అందచేశారు. ప్రాజెక్టు అధికారిని వెంకటరమణ, ఏసీడీపీవో సమీరా మీర్జా, ప్రాజెక్టు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



# సెక్రటరీ గాయత్రిపై ఎంపిఒ విచారణ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ మార్గంలో ఇంటి రిజిస్ట్రేషన్లు చేసినట్లు ఆరోపణలు రావడంతో బుధవారం ఎంపీవో మాతంగి రమేష్ అవంతీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గాయత్రిపై విచారణ చేపట్టారు. అవంతీపురం గ్రామంలో వివాదానికి కారణమైన స్థలాన్ని ఆయన పంచాయతీ కార్యదర్శి గాయత్రితో కలిసి పరిశీలించారు. అక్కడ ఉన్న ప్లాట్ స్థలాన్ని, రికార్డులను పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అవంతీపురం గ్రామానికి చెందిన యానక నాగమణి తన తాతా ద్వారా 144గజాల ఇంటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నానని అట్టి స్థలాన్ని ఓట్యూరు అరుణ పంచాయతీ కార్యదర్శి గాయత్రితో కలిసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుందని తమకు ఫిర్యాదు చేసిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి గాయత్రి అక్రమాలకు పాల్పడి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిందని ఆమె చేసిన ఫిర్యాదులో భాగంగా నేడు విచారణకు రావడం జరిగిందన్నారు. ఇరువురి ఆరోపణలతోపాటు గ్రామ కార్యదర్శిపై వచ్చిన అభియోగాల నివేదికను తగు విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తానని తెలిపారు.

# పర్యావరణాన్ని కాపాడడం ప్రతీ ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/గుండాల; పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. చంద్రకళ అన్నారు. బుధవారం పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వారి సహకారంతో పాఠశాల ప్రాంగణంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి అసిస్టెంట్ డైరెక్టర్ అన్నమయ్య, ఇన్ఫోసిస్ నుండి ఆదిత్యలు హాజరై పనులను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వాటర్ హార్వెస్టింగ్, ఫిట్, మెడిసినల్ ప్లాంటేషన్, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్‌ల పనుల ఉపయోగాలను వాటి విధానంను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంచార్జీ నాగేష్, కో ఆర్డినేటర్ గణేష్, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు బాలరాజు, రామకృష్ణ, రవి, భాగ్యలక్ష్మీ, కృష్ణయ్య, ఝాన్సీరాణి, రాణి, నిజాం, శిరీష, గంగాభవాని, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట ధర్నా



ప్రజాపక్షం/చివ్వెంల : రైతులకు అవసరమైన యూరియాను అందించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక పక్క వరి పైరుకు అవసరమైన యూరియా సకాలంలో చల్లక పోవడంతో దిగుబడి తక్కువగా వచ్చి నష్ట పోయే ప్రమాదం ఉండడంతో యూరియా కోసం రాత్రనక పగలనక సహకార పరపతి సంఘాల ఎదుట రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఉందన్నారు. వెంటనే రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా చేసే చోటకు వచ్చిన తహశీల్దార్, ఏఓ, సిఓలకు రైతులు పడుతున్న బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగట్టి లింగయ్య, మండవ లక్ష్మి నారాయణ, పుట్ట వెంకన్న, బికారి, నాగయ్య, ఇందిర, లక్ష్మి , శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

# అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి: ఇటీవల కాలంలో ఇతర విశ్వవిద్యాలయాలలో పనిచేస్తూన్న చరిత్ర అధ్యాపకుడు రమేష్,జువాలజీ ఆధ్యాపకులు తిరుపతి యాదవుల హఠాత్ మరణానికి గురై మృతి చెందిన వారికి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ భద్రత లేకపోవడమే కారణమని పార్ట్ టైం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కరువై కుటుంబ పోషణ భారంగా మారి చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడపలేక అధ్యాపకులు తీవ్ర మనోవేదన వారి ఆరోగ్యం పై ప్రభావం చూపుతూ మృతి చెందడాన్ని ప్రభుత్వ హత్యగా భావించాలని ఆయన తెలియజేశారు. విశ్వవిద్యాలయ స్థాయిలో పనిచేస్తున్న కూటికి చాలని జీతాలను అందించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్య పట్ల తమ నిర్లక్ష్య వైఖరిని తొలగించి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి తమ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకులు మహమ్మద్ షరీఫ్,సుధాకర్,శ్రావ్యపురి, రమేష్ నాయక్, ఆనంద్,అనిత,వెంకటేశ్వర్లు డాక్టర్ లక్ష్మల మధు, తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్య సేవలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి అన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహించే ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. గర్భిణీలకు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు నిర్వహించడంతోపాటు ఊబకాయాన్ని తగ్గించడం, పౌష్టికాహారం గురించి, శిశు సంరక్షణ, ఆహార పద్ధతులు, రక్తదాన శిబిరాలు, అవయవదాత రిజిస్ట్రేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కేస రవి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరత్, డీటీసీవో కళ్యాణ్‌చక్రవర్తి, ప్రోగ్రాం ఆఫీసర్లు వేణుగోపాల్‌రెడ్డి, అరుంధతి, సీడీపీవో మమత, డీఈఎంవో తిరుపతయ్య, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులు, కార్పెంటర్స్ సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నియోజకవర్గంలోని స్వర్ణకారులు, కార్పెంటర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా స్వర్ణకార యూనియన్, కార్పెంటర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో పట్టణంలో ఏర్పాటు చేసుకున్న శివాలయం, విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ భవనంలో ఏర్పాటు చేసి మహా యజ్ఞ మహోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారులు, కార్పెంటర్స్ శ్రీవిరాట్ విశ్వకర్మ స్వామివారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్వర్ణకారులు, కార్పెంటర్స్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై విమర్శలు తగదు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రైతుల సంక్షేమం కోసం నిత్యం ఆలోచించే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై బీఆర్‌ఎస్ నాయకుల లేనిపోని విమర్శలు చేస్తున్నారని వెంటనే అవి మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెయినర్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ యూరి యా విషయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గన్‌మెన్ నాగునాయక్ అధికారులకు ఫోన్ చేసిన మాట వాస్తవమే కాని యూరియాను పక్కదారి పట్టించలేదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క యూరియా బస్తా కూడా పక్కదారి పట్టలేదన్నారు. అనవసరంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు రుజువు చేయకపోతే కేటీఆర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి క్షమాపణలు చెప్పాలన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం

ప్రజాపక్షం/మర్రిగూడ : మండలములో బుధవారం ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో జక్కర్తి శ్రీనివాస్, జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ విముక్తి కోసం పోరాడిన త్యాగమూర్తులను స్మరించారు.



## ఇసుక ట్రాక్టర్ సీజ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండల పరిధిలోని తడకమళ్ల గ్రామం నుంచి ఎటువంటి వేబిల్ లేకుండా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ తనిఖీ చేసి పట్టుకోని అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నియమావళిని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. సహజ వనరులను సంరక్షించడంలో ప్రజలు సహకరించి ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారి వివరాలను అధికారులకు తెలియచేయాలన్నారు. తనిఖీలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ సురేష్‌కుమార్, రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఈపూరి సత్యనారాయణ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందచేసి మాట్లాడారు. సత్యనారాయణ మరణం కుటుంబసభ్యులకు తీరని శోకమని, కుటుంబానికి తాను ఎల్లవేళలా సహాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పున్నా వెంకటేశం, పిట్ట మహేందర్‌రెడ్డి, ఈడెం శ్రీనివాస్, గంజి రంగయ్య, అంకం పాండు, ఈపూరి శంకరయ్య తదితరులు ఉన్నారు.

## సర్టిఫికెట్స్ అందజేత

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజాపక్షం/మర్రిగూడ:ఐసిడిఎస్ చింతపల్లి పరిధిలోని మర్రిగూడ, నాంపల్లి మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్ లందరికీ మూడు రోజుల పోషణ్ బి పడాయి బి, శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి సక్కుబాయి, సూపర్వైజర్లు, ట్రైనింగ్ ఇచ్చారు. మెదడు, అభివృద్ధి,, ఈసిసిఈ పూర్వ ప్రాథమిక విద్య పోషణ లోపము, దత్తత దివ్యాంగు పిల్లలు గల ప్రత్యేక అవసరాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరము ఎంపీడీవో సిజి మున్నయ్య, ఎంఈఓ, శ్రీనివాస్, సమక్షంలో సిడిపిఓ అంగన్వాడీ టీచర్లకు శిక్షణ సర్టిఫికెట్స్ అందజేశారు. సూపర్వైజర్లు, యశోద, పార్వతి, వసంత, శ్రీలత, టీచర్లు పాల్గొన్నారు



# రూ.32కోట్లు ఖర్చు చేసినా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అలంకారప్రాయమేనా?

### సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 32 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎందుకు పనికిరాకుండా పోయిందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఎందుకు కట్టారో, ఎవరి కోసం కట్టారో అర్థం కాని పరిస్థితి అని వాపోయారు. కాంట్రాక్టర్లను బాగు చేయడానికి ప్రజాధనాన్ని వృధా చేశారని ఆరోపించారు. బుధవారం ఆయన నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్‌ను సందర్శించి మీడియాతో మాట్లాడారు. మార్కెట్ పాలకవర్గం వద్ద నిధులు లేకున్నా రూ. 32 కోట్లు అప్పు చేసి దీనిని నిర్మించడంతో వ్యవసాయ మార్కెట్ అప్పుల పాలు అయిందన్నారు. నాటి పాలకులు కావాలనే అప్పుల్లోకి నెట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటి పబ్లిక్ డిపార్టుమెంట్‌ను కూడా అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కోసం ఎవరి కోసం కట్టారో, ఎందుకు కట్టారో చిక్కు ముడిగా మారిందని కాంట్రాక్టర్లను బాగు చేయడానికే నిర్మించినట్లు అనుమానాలు వస్తున్నాయన్నారు. వృధాగా ఉన్న ఈ మార్కెట్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే కూరగాయల వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి ఫసీయుద్దీన్ (ముక్రమ్), కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్అలీ, నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, గండూరి రమేష్, రుద్రంగి రవి పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/దేవరకొండ;** సిఎం సహాయ నిధి పేదలకు వరం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఎల్ఏ నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబంధించిన 306 మంది లబ్దిదారులకు రూ 1,13,12,200 విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఏ బాలునాయక్ పంపిణి చేశారు. అనంతరం పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ 34వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోన నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మీ పురుషుల వృద్దాశ్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ జమునమాధవరెడ్డి, మాజీ ఎంపిపి లు రేఖ శ్రీధర్ రెడ్డి, సర్వయ్య, గోవింద్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్ గౌడ్, వెంకటయ్య, రహత్అలి, యూనుస్, వెంకటేశ్వర్లు, రాంసింగ్, నిర్వాహకులు సంధ్యరెడ్డి ఉన్నారు.

# శరవేగంగా అమృత్ 2.0 పైప్‌లైన్ల పనులు



**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీలో మంచి నీటి సమస్య పరిష్కారం కోసం డిసెంబర్ 2024 ననాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అమృత్ 2.0 కార్యక్రమపనులకు శంకుస్థాపన చేశారు 44 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దీనితో మున్సిపాలిటీలో నీటి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేస్తున్నాయి ఇంటింటికి నల్లాను ఇచ్చి తాగునీటిని అందించాలననే ఉద్దేశంతో అమృత్2.0 పనులకు సంబంధించి మంచినీటి నిల్వ ట్యాంకుల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగి పూర్తయ్యాయి. మున్సిపాలిటీలో హిల్ కాలనీ పైలాన్ కాలనీలు ఉండగా మొదట హిల్ కాలనీలో పైపులైన్ల ఏర్పాటు పనులు ప్రారంభించి రెండవ వార్డుకు చేరుకున్నాయి ఈ ఏడాదిలోనే మున్సిపాలిటీ ప్రజలకు అమృత్ ధారలు అందించేందుకు స్థానిక ఇరిగేషన్ అదికారులు ప్రణాళిక రూపొందించారు.మున్సిపాలిటీలో ఉ న్న ప్రతి ఇంటికి నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటలు నీళ్లు వచ్చే విధంగా చూడటమే అమృత్ 2.0 యొక్క ముఖ్య ఉద్దేశం కావడంతో మున్సిపాలిటీలో స్థానిక ప్రజలకు నీటి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# జిపిఒలు బాధ్యతాయుతంగా పనిచేయాలి




సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజా సంక్షేమం, రెవెన్యూ శాఖ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకోని జీపీవోలు తమ విధులను బాధ్యతాయుతంగా సమర్ధవంతంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. స్తానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో కొత్తగా నియమించబడిన జీపీవోలకు ఈనెల 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ పాల్గొని జీపీవోలకు సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమర్ధవంతంగా చేరేలా అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఏవో శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్లు సురేష్, కృష్ణయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సామల బాలయ్య దశదినకర్మలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సిపిఐ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, సామల మోహన్ బాబు (చిట్టి) తండ్రి సామల బాలయ్య (74) అనారోగ్యంతో ఈ నెల 7న మృతి చెందాడు. భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్‌లో చిన్న కుమారుడు మోహన్ బాబు ఇంటి వద్ద దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై సామల బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతునికి సంతాపం, అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్, నాయకులు చింతల మల్లేష్, బద్దం వెంకరెడ్డి, మందుల ప్రశాంత్, నవీన్ పాల్గొన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో చిరుమర్తి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ జన్మదిన వేడుకలను బుధవారం గ్రామంలో నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు దుస్తులు, విద్యార్థులకు బెల్టులు, సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీలా దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బియ్యం అందజేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** సిఐటియు పలుగుల మైసమ్మ పెయింటర్ యూనియన్ తరపున మల్కాపూర్ శివ అమ్మగారు పాముకుంట యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆసరాగా యూనియన్ తరపున 50 కేజీల బియ్యం, గణపతి పెయింట్ షాప్ తరపున 5 కేజీల నూనె అందచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేడిపల్లి రాజు, జనరల్ సెక్రెటరీ బోల శ్రీశైలం, కోశాధికారి ఊట్కూరి సంతోష్ కుమార్, పిడుగు శ్రీశైలం పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి ఆరోపణలకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో ఈ నెల 1న చేపట్టిన శాంతియుతంగా నిరసన తెలిపితే బిఆర్ఎస్ నాయకుల పై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని తప్పు పడుతూ తమపై అక్రమ కేసులు నమోదు చేశారని, అక్రమ కేసులను ఎత్తివేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బోట్ల యాదయ్య ఆధ్వర్యంలో మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు యండి బురాన్, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శులు జివిలికపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/ మోటకొండూరు** : మోటకొండూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణా ప్రజాపాలన సందర్భంగా వివిధ పార్టీ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జండాలు ఆవిష్కరించారు.

**ప్రజాపక్షం/ నిడమనూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ లో జడ్జి స్వప్న, తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో బోనగిరి రమేష్, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తమ తమ కార్యాలయాలు జాతీయ జెండా ఆవిష్కరించారు.

**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక మున్సిపాలిటీలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని కొమ్మాయి గూడెం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించి జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోర్తాల వెంకటరెడ్డి, నాయకులు అమీర్‌సాబ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం దేవరకొండ ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో రమణారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో డానియల్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సిఐ శ్రీనివాస్, ఏఎస్పి కార్యాలయంలో ఏఎస్పిమౌనిక, ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ డా. రవిప్రకాష్, సబ్ జైలు వద్ద మేజిస్ట్రేట్ సివిల్ జడ్జిఅనిత జాతీయ జెండాలను ఎగరవేశారు.

**ప్రజా పక్షం/హాలియా:** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా బుధవారం హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో జాతీయ ప్రతాకాన్ని మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆవిష్కరించారు. దీంతోపాటు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రఘు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, హాలియా పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి ప్రశాంత్, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.









# ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు















**ప్రజాపక్షం/చండూరు:** సెప్టెంబర్ 17తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చండూరులో మండల పార్టీ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ లు జాతీయ జెండాను ఎగురవేశారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశ ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకలను పట్టణంలోని ఫెయిత్ బంజారా ఆశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు ధీరావత్ హన్యానాయక్ కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు,చాక్లెట్లు, పండ్లు అందించి అన్నదానం నిర్వహించారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకుని బుధవారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బిజెపి మండల పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**ప్రజాపక్షం/వేములపల్లి:** భారత దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ దొరకడం దేశ ప్రజల అదృష్టమని యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి అన్నారు.మండల అధ్యక్షుడు పెదమాం భరత్ అధ్యక్షతన మండల కేంద్రంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధాని జన్మదిన సందర్భంగా సేవా పక్షంలో భాగంగా స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 72మంది రక్తదాతలు రక్తదానం చేశారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం, మోదీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** :భార త ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఆర్‌కెఎస్ పౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో నల్లగొండ జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి లో ప్రసూతి మహిళాలకు, రోగులకు, పండ్లు మరియు బ్రేడ్ పంపిణి కార్యక్రమం ఆసుపత్రి కి వచ్చిన బాధితులకు, వారి సహాయకులకు, అల్పాహారం వితరణ కార్యక్రమం నిర్వహించారు.





# నిస్వార్థంగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** స్వీయ క్రమశిక్షణ, నిబద్ధతతో కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. బుధవారం ప్రజా పాలన దినోత్సవం ను పునస్కరించుకుని విశ్వవిద్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం విద్యార్థులను అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చట్టబద్ధ పాలన, శాసనబద్ధ వ్యవస్థ, ప్రజల హక్కులకు రక్షణ కల్పించేదే నిజమైన ప్రజాస్వామ్యమని అన్నారు. విద్యార్థులు సైతం సమాజం పట్ల స్పృహ కలిగి హక్కులకు విఘాతం కలిగినప్పుడు ప్రశ్నించడానికి సైతం వెరవద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డాక్టర్ హరీష్ కుమార్, డాక్టర్ కె ప్రేమ్సాగర్, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ లక్ష్మీ ప్రభ, శ్రీదేవి పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో అందరు పాల్గొనాలని మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. పరిశుభ్రతను పాటిస్తూ పచ్చదనం పెంచుతూ ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తామన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు.

### నేడు నీటి సరఫరా నిలుపుదల

పైప్‌లైన్ రిపేర్ కారణంగా నేడు, రేపు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈదులగూడ ప్రాంతంలో లీకేజీల కారణంగా పైపులైన్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. సాగర్ వాటర్ సరఫరా యదాతథంగా ఉంటుందని, గురు, శుక్ర వారాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదన్నారు. పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. శివారు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ సహకారంతో అమృత్ నిధులతో వాటర్ ట్యాంక్‌లు నిర్మిస్తున్నామని అన్నారు. ఆయా నిర్మాణాలకు అడ్డంకులు కలిగించవద్దని కోరారు. ఆయన వెంట డీఈ వెంకన్న, టీపీఎస్ అంజయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన



**ప్రజాపక్ష/తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ మండలంలోని రైతు వేదిక,డొక్కల బాయి తండాలోని ఏఆర్ఎస్‌కె వద్ద జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ బుధవారం పరిశీలించిరు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో యూరియా రైతులకు సరిపడా వస్తుందని రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని రైతులందరికీ ప్రస్తుతం పంటదశకు అనుగుణంగా రైతుల ఇబ్బంది పడకుండా అన్ని మండలాలలో ప్రత్యేక పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి యూరియా పంపిణీ సాఫీగా సాగడం కోసం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులు యూరియా కొరకు కేంద్రాలకు వచ్చేటప్పుడు ఆధార్ కార్డు మరియు పట్టా పాస్ బుక్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో పాటు హాలియా డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారి హర్షిత పాల్గొన్నారు.

